కరీంనగర్ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో వినతిపత్రాలు అందజేసినట్టు పత్రాలు చూపిస్తున్న దళితబంధు లబ్ధిదారులు

రెండో విడత ‘దళితబంధు’ ఇవ్వాలి

ప్రజావాణిలో అధికారులకు లబ్ధిదారుల వినతి

కలెక్టరేట్, జనవరి 29: రెండో విడతలో దళితబంధు పథకానికి ఎంపికై, యూనిట్లు నిర్వహించుకుంటున్న తమకు నిధులు వెంటనే విడుదల చేయాలంటూ హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లికి చెందిన పలువురు లబ్ధిదారులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. తమ ఖాతాల్లో జమయిన రెండో విడత డబ్బుల ఫ్రీజింగ్‌ను వెంటనే ఎత్తేయాలని కోరారు. అదనపు కలెక్టర్లను కలిసిన వారిలో లబ్ధిదారులు బండ రాజమ్మ, పులి నరేశ్, పోచంపల్లి శ్రీనివాస్, పులి లచ్చయ్య, ములుగు సమ్మయ్య తదితరులు ఉన్నారు.

• రాజన్న క్షేత్రం.. భక్తజనసంద్రం

మేడారం జాతర సమీపిస్తున్నందున వేములవాడ రాజన్న క్షేత్రం సోమవారం భక్త జనసంద్రమైనది. ఉదయాన్నే ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు.. కోడెమొక్కు తీర్చుకుకని, స్వామివారి దర్శనం కోసం గంటలతరబడి బారులు తీరారు. సాయంత్రం 6 గంటల వరకే సుమారు 80 వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని, వివిధ అర్జిత సేవల ద్వారా రాజన్నకు సుమారు రూ.36 లక్షల ఆదాయం సమకూరిందని అధికారులు వెల్లడించారు. డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో పట్టణ సీఐ కరుణాకర్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

-వేములవాడ టౌన్

హెచ్‌ఎండీఏలో ఏసీబీ సోదాలు

- **ప్లానింగ్ విభాగంలో తనిఖీలు**
- **శివ బాలకృష్ణ గతంలో ఇచ్చిన నిర్మాణ అనుమతుల పరిశీలన**

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 29 (నమస్తే తెలంగాణ): అవినీతి ఆనవాళ్లు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ)ని వెంటాడుతున్నాయి. హెచ్‌ఎండీఏ ప్లానింగ్ విభాగం డైరెక్టర్‌గా పనిచేసిన శివబాలకృష్ణ ఇంట్లో ఆదాయానికి మించి రూ.500 కోట్లు ఆస్తులు వెలుగుచూడటంతో అతడు గతంలో ఇచ్చిన నిర్మాణ అనుమతులపై కూడా ఏసీబీ ఆరా తీస్తున్నది. ఏసీబీ అధికారులు ఆదివారం సెలవు రోజు కూడా హెచ్‌ఎండీఏలో సోదాలు నిర్వహించినట్టు సమాచారం. అమీర్‌పేటలోని సర్వజయంతి కమర్షియల్ కాంప్లెక్సులో ఉన్న హెచ్‌ఎండీఏ ప్రధాన కార్యాలయం 4వ అంతస్థులోని ప్లానింగ్ విభాగం, 7వ అంతస్థులోని డైరెక్టర్ల చాంబర్లలోనూ భవన నిర్మాణ, లేఅవుట్ల అనుమతుల ఫైళ్లను తనిఖీ చేసినట్టు తెలిసింది. ప్లానింగ్ విభాగానికి చెందిన ముఖ్యమైన అధికారులు, ఉద్యోగులను ప్రత్యేకంగా పిలిపించి, బాలకృష్ణ హయాంలో అనుమతులు ఇచ్చిన ఫైళ్లను బయటకు తీసి, వాటి వివరాలను ఏసీబీ అధికారులు పరిశీలించి వెళ్లినట్టు సమాచారం. ఏసీబీ సోదాలతో హెచ్‌ఎండీఏలో అధికారుల గుండెల్లో రైళ్లు పరుగులు పెడుతున్నాయి. హెచ్‌ఎండీఏ ప్లానింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఓ అధికారి శివ బాలకృష్ణ ఇంటిపై ఏసీబీ సోదాలు జరిగిన తర్వాత నుంచి సెలవుపై వెళ్లిపోయినట్టు సమాచారం. ఆయన బాలకృష్ణకు అత్యంత సన్నిహితుడిగా ఉంటూ అన్ని విషయాల్లో సహకరించేవాడని తెలిసింది. ఈ సోదాలు ఇంకా కొనసాగే అవకాశం ఉన్నట్టు సమాచారం.

నూతన దంపతులకు మంగళ సూత్రాలు

- **5,141 కోట్లతో టీటీడీ వార్షిక బడ్జెట్**
- **పాలక మండలి ఆమోదం**
- **టీటీడీ చైర్మన్ భూమన, ఈవో ధర్మారెడ్డి వెల్లడి**

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలక మండలి రూ.5,141 కోట్ల అంచనాతో 2024-25 వార్షిక బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. సోమవారం తిరుమలలో జరిగిన పాలక మండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశానంతరం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ధర్మారెడ్డి ఆ నిర్ణయాలను వెల్లడించారు. ధర్మప్రచారంలో భాగంగా బంగారు డాలర్ల తరహాలో మంగళ సూత్రాలను శ్రీవారి పాదాల చెంత ఉంచి నూతన వధూవరులకు అందజేయనున్నట్టు తెలిపారు. గోగర్భం నుంచి ఆకాశ గంగ వరకు రూ.30 కోట్ల వ్యయంతో నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణానికి టీటీడీ పాలకమండలి ఆమోదం తెలపడంతో పాటు నారాయణవనంలో వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.6.9 కోట్లు, స్విమ్స్ అభివృద్ధికి రూ.148 కోట్లు, సప్తగిరి అతిథి గృహాల అభివృద్ధికి రూ.2.5 కోట్లు, ఎస్ఎంసీ, ఎస్ఎస్సీ కాటేజీల అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించినట్టు వివరించారు. టీటీడీ పోటు విభాగంలోని 70 మంది ఉద్యోగులను స్కిల్డ్ లేబర్‌గా గుర్తించి వేతనాన్ని రూ.15 వేలు పెంచుతున్నట్టు ప్రకటించారు. టీటీడీ ఆధ్వర్యంలోని 6 వేద పాఠశాలల్లో 51 మంది అధ్యాపకుల జీతాలను రూ.35 వేల నుంచి రూ.54 వేలకు, వేద పండితుల పెన్షన్ రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు ధార్మిక సదస్సు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. 57 మంది మఠాధిపతులు, పీఠాధిపతులు ఈ సదస్సుకు హాజరవుతారని తెలిపారు.

‘తెల్లగా’ మారుస్తామంటూ దుష్ప్రచారం

సౌందర్య సాధనాల ఉత్పత్తులు సీజ్

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా ‘చర్మాన్ని తెల్లగా మార్చుతాం’ అంటూ ప్రచారం చేస్తున్న ఉత్పత్తులను సీజ్ చేసినట్టు డీసీఏ డీజీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని శ్రీ గోపీకృష్ణ మెడికల్స్‌లో అధికారులు తనిఖీ చేసి ‘ఫెయిర్ అండ్ బ్రైట్ క్రీమ్’ను గుర్తించినట్టు చెప్పారు. చర్మం రంగు మారుతుందని ప్రచారం చేయడం నిషేధమని పేర్కొన్నారు. ఈ మందును హిమాచల్‌ప్రదేశ్‌లో తయారు చేసి, ఢిల్లీకి చెందిన ఓ కంపెనీ మార్కెటింగ్ చేస్తున్నదని చెప్పారు. మెడికల్ షాప్ నుంచి రూ.10 వేల విలువైన క్రీమ్‌లను సీజ్ చేసినట్టు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లాలో ఓ ఆర్ఎంపీ అక్రమంగా నిల్వ చేసిన 52 రకాల మందులు సీజ్ చేసినట్టు తెలిపారు. బోధన్ మండలం కల్దుర్తికి చెందిన సమరేశ్ హల్దార్ అనే ఆర్ఎంపీ శ్రేయ క్లినిక్ నిర్వహిస్తూ అక్రమంగా ఔషధాలు నిల్వ చేసినట్టు చెప్పారు. రూ.50 వేల మందులు సీజ్ చేశామని చెప్పారు.

దక్షిణ మధ్య రైల్వే

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.01, టెండరు కోరుతూ ప్రకటన నం: E(GS)/CN/2023-2024, తేది: 29.01.2024. **పని పేరు: టెండరు నం: 15-2023-24-E-CN-GS:** KZJ-BPQ 3వ లైన్ నిర్మాణం కొరకు మందమర్రి - బల్హార్షా సెక్షన్ మధ్య ప్రస్తుతమున్న పవర్ లైన్ క్రాసింగ్స్ (11Kv & 33 Kv) యొక్క షిఫ్టింగ్/ మోడిఫికేషన్స్ **వివరాలు: అంచనా వ్యయం:** రూ. 3,52,99,526.00/-, **బయానా డిపాజిట్:** రూ. 3,26,500.00/-, **డాక్యుమెంట్ ధర:** లేదు. **పూర్తిచేయు కాలం:** 06(నెలలు), **ముగింపు తేది:** 19.02.2024న 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in కు లాగిన్ కండి.
2) బయానా మరియు టెండర్ డాక్యుమెంట్ ధర యొక్క చెల్లింపు IREPS నందు ఆన్‌లైన్‌పై ఏర్పాటు చెయ్యబడిన నెట్ బ్యాంకింగ్/పేమెంట్ గేట్‌వే ఫెసిలిటీల ద్వారా మాత్రమే జరుపవలెను.
3) టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజుల్లోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.
4) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, (కన్‌స్ట్రక్షన్), సికింద్రాబాద్

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

నేడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం

ఎంపీ టికెట్ ఆశావహుల జాబితాపై చర్చ

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల్లో టికెట్ ఆశించే ఆశావహుల జాబితాపై చర్చించడానికి టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం సాయంత్రం గాంధీభవన్‌లో ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశం జరుగనున్నది. జిల్లా కాంగ్రెస్ కమిటీల నుంచి అందిన ఆశావహుల పేర్లను సమావేశంలో చర్చించి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీకి సిఫారసు చేయనున్నది. ఒక్కో పార్లమెంట్ స్థానానికి టికెట్ ఆశిస్తున్న ముగ్గురు పేర్లను ఎంపిక చేసి ఆ జాబితాను కేంద్ర ఎన్నికల కమిటీకి టీపీసీసీ సిఫారసు చేయాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 5, 6 తేదీల్లో పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమై టీపీసీసీ పంపించిన జాబితాపై చర్చించి ప్రాథమికంగా గెలుపు గుర్రాలను ఖరారు చేస్తుంది. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులతో బేరీజు వేసుకున్నాక పార్టీ అభ్యర్థులను కేంద్ర ఎన్నికల కమిటీ ప్రకటించనున్నది. డీసీసీల నుంచి ఆశావాహుల జాబితా పంపడానికి సోమవారం గడువు ముగిసిన విషయం తెలిసిందే.

ఏసీబీ డీజీ ఆనంద్ పేరుతో

నకిలీ ఖాతాలు

సోషల్ మీడియా నుంచి తొలగించిన సైబర్ క్రైమ్ పోలీస్

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 29 (నమస్తే తెలంగాణ): ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో రెండు ఫేక్ ఖాతాలు తెరిచారు. ఈ విషయాన్ని గుర్తించిన ఆయన సీసీఎస్ సైబర్‌క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. అవినీతి అధికారులపై ఇటీవల ఏసీబీ విస్తృతంగా దాడులు చేస్తున్నది. ఈ క్రమంలోనే రెండు ఖాతాలు నకిలీవి సోషల్‌మీడియాలో దర్శనమివ్వడంతో ఏసీబీ అధికారులు కూడా అప్రమత్తమయ్యారు. నకిలీ ఖాతాలను సోషల్‌మీడియా నుంచి తొలగించినట్టు సైబర్ క్రైమ్స్ ఏసీపీ శివ మారుతి తెలిపారు.

హజ్‌యాత్రకు 7,790 మంది ఎంపిక

మైనార్టీ వెల్ఫేర్ సెక్రటరీ ఒమర్ జలీల్

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా హజ్‌యాత్రకు ఈ ఏడాది 7,790 మందిని ఎంపిక చేసినట్టు మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ సయ్యద్ ఒమర్ జలీల్ వెల్లడించారు. హజ్ యాత్రికుల ఎంపిక లాటరీని సోమవారం నిర్వహించారు. 2024 హజ్‌యాత్రకు 11,195 దరఖాస్తులు రాగా, లాటరీ ద్వారా 7,790 మందిని ఎంపిక చేసినట్టు ఆయన తెలిపారు. వచ్చే మే లేదంటే జూన్‌లో యాత్ర ఉండవచ్చని, అందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని హజ్ కమిటీ అధికారులకు సూచించింది.

కాలేజీల అఫిలియేషన్ దరఖాస్తుల గడువు పెంపు

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): ఇంజినీరింగ్ కాలేజీల అఫిలియేషన్ దరఖాస్తుల గడువును ఏఐసీటీఈ పొడిగించింది. 2024-25 విద్యాసంవత్సరంలో ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును ఫిబ్రవరి 7 వరకు, ఆలస్య రుసుముతో అదేనెల 14 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఏఐసీటీఈ సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ రాజీవ్‌కుమార్ తెలిపారు. బీబీఏ, బీఎంఎస్, బీసీఏ కోర్సులను కొత్తగా నిర్వహించే కాలేజీలు అనుబంధ గుర్తింపు కోసం ఫిబ్రవరి 26లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే పైకోర్సులను నిర్వహిస్తున్న కాలేజీలు ఇంజినీరింగ్ కాలేజీల షెడ్యూల్లోనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఏసీబీకి చిక్కిన హెడ్ కానిస్టేబుల్

- **50 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు**

ఏసీబీకి పట్టుబడిన హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు

మామిళ్లగూడెం, జనవరి 29: ఖమ్మం నగరంలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఓ హెడ్ కానిస్టేబుల్ రూ.50 లంచం తీసుకుంటూ సోమవారం ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఖమ్మం ఏసీబీ డీఎస్పీ రమేశ్ మీడియాకు వివరాలు వెల్లడించారు. ఖమ్మం నగరానికి చెందిన బూర్ల రామారావుకు ఇద్దరు కుమారులు విజయ్, విష్ణు, కుమార్తె నాగజ్యోతి ఉన్నారు. తండ్రీకూతురు మధ్య కొన్నేండ్ల నుంచి ఆస్తి తగాదాలు ఉన్నాయి. తండ్రితోపాటు ఇద్దరు సోదరులు తనను ఆర్థికంగా మోసం చేశారని రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో బెయిలు కోసం రామారావు, అతని కుమారులు విష్ణు, విజయ్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాల మేరకు వారికి 41ఏ సీఆర్పీసీ నోటీసు అందించేందుకు రైటర్, హెడ్‌కానిస్టేబుల్ కోటేశ్వరరావు రూ.50 వేలు లంచం డిమాండ్ చేశాడు. విషయం తెలుసుకున్న ఏసీబీ అధికారులు సోమవారం పోలీస్‌స్టేషన్‌లో రామారావు కుటుంబం నుంచి హెడ్‌కానిస్టేబుల్ రూ.50 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. నిందితుడు కోటేశ్వరరావుపై సీపీ సునీల్‌దత్ ఒకటి రెండు రోజుల్లో సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉన్నదని పోలీస్ వర్గాలు తెలిపాయి. కాగా.. కోటేశ్వరరావు అవినీతిపై గతంలోనూ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయని, ఎస్‌హెచ్‌వోలు ఆయనను ఎన్నిసార్లు మందలించినా పద్ధతి మార్చుకోవడం లేదని సమాచారం.

కరెంటు స్తంభం తొలగింపునకు 1.35 లక్షల లంచం

- **విడతల వారీగా లక్షా 10 వేలు తీసుకున్న లైన్‌మెన్**
- **మిగతా 25 వేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జీవరత్నం**



ఏసీబీకి పట్టుబడిన లైన్‌మెన్ జీవరత్నం

అయిజ, జనవరి 29: ఖాళీ ప్లాట్‌లో నిరుపయోగంగా ఉన్న విద్యుత్తు స్తంభాన్ని తొలగించేందుకు ఓ యజమాని నుంచి రూ.1.35 లక్షల లంచం డిమాండ్ చేశాడు విద్యుత్తు లైన్‌మెన్. అప్పటికే రూ.లక్షా 10 వేలు అందించగా.. సోమవారం మరో రూ.25 వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ ఘటన జోగుళాంబ గద్వాల జిల్లాలో చోటు చేసుకున్నది. ఏసీబీ డీఎస్పీ హరికృష్ణగౌడ్ మీడియాకు వివరాలు వెల్లడించారు. అయిజకు చెందిన వీరేశ్ ఆచారికి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని సర్వే నం.733లో 90వ నెంబర్ గల ఖాళీ ప్లాట్ ఉంది. ఈ స్థలంలో విద్యుత్తు స్తంభం ఉంది. దానిని తొలగించేందుకు 2022 జనవరిలో స్థానిక విద్యుత్తు లైన్‌మెన్ జీవరత్నంను కలిశాడు. స్తంభం తొలగించాలంటే రూ.1.35 లక్షలు ఇవ్వాలని యజమానితో ఒప్పందం చేసుకున్నాడు. విడతల వారీగా రూ.1.10 లక్షలను వీరేశ్ ముట్టచెప్పాడు. 2023 ఫిబ్రవరిలోనే విద్యుత్తు స్తంభాన్ని తొలగించిన లైన్‌మెన్.. మిగిలిన రూ.25 వే లు ఇవ్వాలని వీరేశ్‌పై ఒత్తిడి చే స్తున్నాడు. ప్లాన్ ప్రకారం.. వీరేశ్ లైన్‌మెన్‌కు ఫోన్ చేసి రూ.20 వేలు ఇస్తానని చెప్పాడు. పట్టణంలోని అపోలో ఫార్మసీ సమీపంలో సాయంత్రం 6:30 గంటల సమయంలో నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి మంగళవారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరుస్తామని ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

గుజరాత్‌కు విద్యాశాఖ బృందం

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన నేతృత్వంలోని విద్యాశాఖ అధికారుల బృందం గుజరాత్ రాష్ట్రంలో పర్యటించనున్నది. ఆ రాష్ట్రంలో పాఠశాలలు, గుజరాత్ స్కిల్ యూనివర్సిటీ, విద్యా సమీక్ష కేంద్రం (వీఎస్‌కే) వంటి విద్యాసంస్థల పనితీరుపై అధ్యయనం చేయనున్నది. స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు నేపథ్యంలో ఒడిశా, ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాల్లోని స్కిల్ వర్సిటీలను ఇంటర్‌బోర్డు సెక్రటరీ శృతి ఓజా, ఇతర అధికారులు అధ్యయనం చేయనున్నారు. ఇప్పటికే ఈ బృందం కర్ణాటకలో అధ్యయనం చేసింది.

నార్సింగిలో డ్రగ్స్ కలకలం

- **యువతి నుంచి 4 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ పట్టుకున్న ఎస్వోటీ పోలీసులు**
- **యువ సినీహీరో ప్రియురాలిగా గుర్తింపు**
- **నిందితురాలు, మరో యువకుడి అరెస్టు**

మణికొండ, జనవరి 29: హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. సోమవారం నార్సింగిలో ఓ యువతి నుంచి నాలుగు గ్రాముల ఎండీఎంఏ మత్తు పదార్థాన్ని ఎస్వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఓ యువతి గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి టాలీవుడ్‌లోని సినీ ప్రముఖులకు చేరవేస్తున్నదన్న పక్కా సమాచారంతో నార్సింగి ఎస్వోటీ పోలీసులు నిఘా పెట్టారు. నార్సింగి బస్టాండ్‌లో సోమవారం లావణ్య అనే యువతి బస్సెక్కేందుకు యత్నిస్తుండగా ఆమెను పట్టుకున్నారు. హ్యాండ్‌బ్యాగులో తనిఖీలు చేయగా 4 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ దొరికాయి. ఆ యువతిని లావణ్యగా గుర్తించిన పోలీసులు.. టాలీవుడ్‌లోని ఓ యువ సినీ హీరో ప్రియురాలిగా తేల్చారు. గతంలోనూ లావణ్యపై మోకిలా పోలీస్‌స్టేషన్‌లో డ్రగ్స్ కేసు ఉన్నదని, ఆమె తప్పించుకుని తిరుగుతున్నదని పోలీసులు పేర్కొన్నారు. కోకాపేటలోని ఓ గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న లావణ్య ఇంటిని పోలీసులు తనిఖీ చేశారు. ఆమెతో కలిసి ఉంటున్న మరో యువకుడిని అరెస్టు చేసి ఇద్దరినీ రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్, రూ.50 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బేసిక్‌పే అమలు చేయండి: టీఎస్‌యూటీఎఫ్

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష, గిరిజన సంక్షేమ కాంట్రాక్ట్ ఉద్యోగులకు బేసిక్ పేను అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ ప్రభుత్వాన్ని కోరింది. సోమవారం క్యాంపు ఆఫీసులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించింది. పెండింగ్ బిల్లులు చెల్లించాలని, పాఠశాలలకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని, బీసీ గురుకులాల పనివేళలు మార్చాలని వినతి పత్రంలో కోరింది. ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి, సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగయ్య, చావా రవి తదితరులు పాల్గొన్నారు.

మూడు డీఏలు మంజూరు చేయాలి: టీఆర్‌టీఎఫ్

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించాల్సిన మూడు పెండింగ్ డీఏలను మంజూరు చేయాలని టీఆర్‌టీఎఫ్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే రమేశ్, అశోక్‌కుమార్ సోమవారం మంత్రి శ్రీధర్‌బాబును సచివాలయంలో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. 2003 డీఎస్సీ ద్వారా నియమితులైన వారికి పాత పెన్షన్‌ను అమలు చేయాలని కోరారు.

నేడు డీఈవోల సమావేశం

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో మంగళవారం జరిగే సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పాఠశాల విద్యాశాఖపై సమీక్షించనున్నారు. ఈ సమావేశానికి 33 జిల్లాల డీఈవోలు, ఆర్జేడీలు, సహా ఇతర ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. పదో తరగతి పరీక్షలు, కోర్టు కేసులు, పీఎం పోషణ్, ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి అంశాలు ఈ ఎజెండాలో ఉన్నాయి.

31న జేఎన్టీయూ తుది విడత కౌన్సెలింగ్

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 29 (నమస్తే తెలంగాణ): ఈ నెల 31న జేఎన్టీయూ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరం అడ్మిషన్లకు తుది విడుత కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. పార్ట్-టైమ్ పీజీ ప్రోగ్రామ్స్ 2023-24 (పీటీపీజీ) కింద ఈ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్టు జేఎన్‌టీయూ అడ్మిషన్ డైరెక్టర్ తెలిపారు. ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్ సిస్టం, వాటర్ రిసోర్స్ ఇంజినీరింగ్), ఎంబీఏ (హెచ్‌ఆర్, ఫైనాన్స్, మార్కెటింగ్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్) కోర్సుల్లో సీట్ల భర్తీ కోసం ఈ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. కౌన్సెలింగ్ ఫీజు రూ.1000, ప్రతి సెమిస్టర్‌కు రూ.25 వేల చొప్పున ట్యూషన్ ఫీజుగా నిర్ణయించామని తెలిపారు. పూర్తి వివరాల కోసం జేఎన్టీయూ హైదరాబాద్ అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

కర్ణాటక నుంచి పెద్దల సభకు షర్మిల ?

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల త్వరలోనే కర్ణాటక నుంచి రాజ్యసభకు నామినేట్ కానున్నట్టు కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ విషయంలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ ప్రత్యేక చొరవ చూపిస్తున్నట్టు తెలిసింది. ఏఐసీసీకి ప్రధాన కార్యదర్శిగా కూడా షర్మిలను నియమించే అవకాశం ఉన్నట్టు సమాచారం. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసుకున్న తర్వాత ఏపీలో అధికారపార్టీ వైఎస్సార్సీపీపై దూకుడు పెంచారు.

ఫిబ్రవరి 2న బ్రహ్మాండమైన విడుదల

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | సుధ - శాలిబండ | ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎం.పి.మాల్ - కాచిగూడ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | సత్య నెక్లెస్ మాల్స్ - కవాడిగూడ | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
PVR గలేరియా - పంజాగుట్ట | అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
PVR పివిఆర్ - మూసారంబాగ్ | మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | టివోలి - సికింద్రాబాద్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | షా కాంప్లెక్స్ - చింతల్
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | లక్ష్మీనరసింహ - మియాపూర్ | సినీమార్ట్ ఎ/సి - ఆర్.సి.పురం
PVR ఎస్‌2 ఎ/సి - మల్లాపూర్ | ఎఎంఆర్ - మౌలాలి | ప్లాటినమ్ - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి | ప్లాటినమ్ - అమీర్‌పేట్ | జెపి ఎ/సి - చందానగర్
CCPL - మల్కాజ్‌గిరి | ఎంక్యూబ్ - అత్తాపూర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | సినీ స్క్వేర్ - ఉప్పల్
మంత్రామాల్ - అత్తాపూర్

విజయవంతమైన 3వ వారం

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.10,2.40,6.10,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 2.15,9.00

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00PM | ఎస్‌2 - మల్లాపూర్ 4.20PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15PM | డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 4.30PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.50PM | మంత్రామాల్ - అత్తాపూర్ 4.25PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.10PM | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.25PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.25PM | అశోక - వై.జంక్షన్ 4.30PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 3.55PM | మిరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.30PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 4.20PM | మిరజ్ - ఐడిపిఎల్ 4.30PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.30PM | మిరజ్ - చందానగర్ 4.30PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.30PM | సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.35PM

ఫిబ్రవరి 2న బ్రహ్మాండమైన విడుదల

శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | సుధ - శాలిబండ | ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎం.పి.మాల్ - కాచిగూడ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | సత్య నెక్లెస్ మాల్స్ - కవాడిగూడ | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
PVR గలేరియా - పంజాగుట్ట | అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
PVR పివిఆర్ - మూసారంబాగ్ | మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | టివోలి - సికింద్రాబాద్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | షా కాంప్లెక్స్ - చింతల్
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | లక్ష్మీనరసింహ - మియాపూర్ | సినీమార్ట్ ఎ/సి - ఆర్.సి.పురం
PVR ఎస్‌2 ఎ/సి - మల్లాపూర్ | ఎఎంఆర్ - మౌలాలి | ప్లాటినమ్ - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి | ప్లాటినమ్ - అమీర్‌పేట్ | జెపి ఎ/సి - చందానగర్
CCPL - మల్కాజ్‌గిరి | ఎంక్యూబ్ - అత్తాపూర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | సినీ స్క్వేర్ - ఉప్పల్
మంత్రామాల్ - అత్తాపూర్